# ఐఐటీ క్యాంపస్ సురక్షితం

● నేడు 10వ స్నాతకోత్సవం: డైరెక్టర్

**భువనేశ్వర్:** ఐఐటీ క్యాంపస్‌లో కరోనా వ్యాప్తి కట్టడి కొనసాగుతోందని, విద్యాబోధనను కొనసాగించేందుకు అనుకూలమైన పరిస్థితులు నెలకొన్నాయని డైరెక్టర్ ఆర్వీ రాజకుమార్ తెలిపారు. బుధవారం జరుగనున్న ఐఐటీ 10వ స్నాతకోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. విద్యావ్యవస్థపై కరోనా ప్రభావం అతిగా పడకుండా సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగపరచుకున్నామన్నారు. హైబ్రీడ్ మాధ్యమంలో బోధన కొనసాగుతున్నప్పటికీ.. క్యాంపస్‌కు వచ్చేందుకు విద్యార్థులు ఆసక్తిని కనబరుస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఫైలీన్, హుద్‌హుద్ వంటి తుపానుల ముందస్తు సమాచారం జారీ చేయడంలో ఇక్కడి పరిశోధక వర్గం విజయం సాధించడాన్ని విశేషంగా పేర్కొన్నారు. కరోనా నిబంధనలను పాటిస్తూనే 10వ స్నాతకోత్సవాన్ని అత్యంత సురక్షితంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. అధికసంఖ్యలో విద్యార్థులు, తల్లిదండ్రులు వేడుకలో పాలుపంచుకుంటారని తెలిపారు. 559 మంది విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇన్ఫోసిస్ వ్యవస్థాపకులు ఎన్.ఆర్.నారాయణమూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొంటారని తెలిపారు. సమావేశంలో అకడమిక్స్ డీన్ ప్రభాస్‌రంజన సాహు, రిజిస్ట్రార్ దేవరాజ్ రథ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఐఐటీ డైరెక్టర్ రాజకుమార్

సాక్షి SAKSHI TELUGU DAILY
Wed, 20 October 2021
https://epaper.sakshi.com/c/63844923